# సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి.

## మహా ముత్తారం మండల కార్యదర్శి పోలం చిన్న రాజేందర్.

భూపాలపల్లి ,నవంబర్19(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండల కార్యదర్శి పోలం చిన్న రాజేందర్ మాట్లాడుతూ సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడవ సభలు 2024 నవంబర్ 21 22 తేదీలలో కృష్ణ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ జిల్లా కేంద్రంలో జరగనున్నాయి. ఈ మహాసభలో ఉద్యమ కార్యాచరణ రూపొందించబడుతుంది. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న సిపిఎం జిల్లా జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు నవంబర్ 21 వ తారీఖున భారీ ర్యాలీ ఉంటుంది ప్రజలు కర్షకులు కార్మికులు వ్యవసాయ కూలీలు అందరు పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని వారన్నారు అదేవిధంగా గత మూడు సంవత్సరాలుగా మన జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారానికి రాజులేని పోరాటాలు నిర్వహించింది గత ప్రభుత్వం ఇండ్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తే పేదలతో గుడిసెలు గత భూ పోరాటాన్ని నిర్వహిస్తున్నది వివిధ రంగాల కార్మికులు ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి నిర్వహించిన సమ్మెలు దీక్షలు ధర్నాలు ప్రదర్శనల్లో ప్రత్యక్షంగా పాల్గొని కార్మిక వర్గానికి అండగా నిలిచింది



అదేవిధంగా పోడు పట్టాలు ఇవ్వాలని అనేక పోరాటాలు నిర్వహించింది జిల్లా మరింత పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి చేయాలని జిల్లా కేంద్రంలో ఇంజనీరింగ్ కాలేజ్ లా కాలేజ్ బిఈడి కాలేజ్ చేయాలని అనేక పోరాటాలు నిర్వహించడం జరిగింది

నిరంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజల దయనందిన సమస్యల పరిష్కారానికి రాజులేని పోరాటాలు నిర్వహిస్తూనే దేశ ఐక్యతను విచ్ఛిన్నం చేసే కార్పొరేట్ మతోన్మాద కుట్రలను ఎండగడుతున్నది మన దేశ ఐక్యతకు కీలకమైన ఫెడరలిజం సామాజిక న్యాయం రాజ్యాంగం రక్షణ కోసం జరిగే పోరాటాలలో సిపిఎం కీలక పాత్ర నిర్వహిస్తున్నది

పాలకులు అనుసరిస్తున్న మత ఉన్మాద విధానాల మూలంగా రానున్న రోజుల్లో దేశంలో అనేక సవాళ్లు ప్రజలకు అనేక సమస్యలు ఉత్పన్నం కానున్నాయి ఈ నేపథ్యంలో దేశ ఐక్యత ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్న సిపిఎం జిల్లా మూడవ మహాసభను విజయవంతం చేయాలని అదేవిధంగా నవంబర్ 21 వ తారీఖున సిపిఎం పార్టీ నిర్వహించే ర్యాలీలో ప్రజలందరూ పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని మహా ముత్తారం మండల కార్యదర్శి పోలం చిన్న రాజేందరర్ కోరడం జరిగినది.

# మాజీ సర్పంచ్లు అంటే ముఖ్యమంత్రికి భయమెందుకు.

### మాజీ సర్పంచులను దొంగలగా అర్థరాత్రి అరెస్టులు చేయడం ఏమిటి.
### అరెస్ట్ అయినా మాజీ సర్పంచ్లను పోలీస్ స్టేషన్ లోనే పరామర్శ.
### మాజీ ఎంపీపీ వేములపల్లి, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి.

ఖానాపురం నవంబర్ 19 వుదయం ప్రతినిధి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మాజీ సర్పంచ్లు అంటే అంత భయం ఎందుకని అర్ధరాత్రి మాజీ సర్పంచ్ను దొంగలాగా అరెస్టు చేయడం సిగ్గుచేటని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్యలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ కు మాజీ ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షుడు వెళ్లి అక్రమంగా అర్ధరాత్రి అరెస్టు అయిన మాజీ సర్పంచులు కాస ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ల భర్తలు భూక్య వెంకన్న, బూస అశోక్ లను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని పలుమార్లు వినతి పత్రాలను అందజేసిన నేటి వరకు చేసిన పనులకు బిల్లులు రాక మాజీ సర్పంచులు గ్రామాల అభివృద్ధి కోసం అందిన కాడల్లా అప్పులు చేసి పనులు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులకు బిల్లులు ఇవ్వకపోవడంతో అక్కడ ఇక్కడ తెచ్చి పెట్టిన డబ్బులకు వడ్డీలు కట్టలేక కొంతమంది ఆత్మహత్యలు చేసుకున్నారని మరి కొంతమంది



ఆగమైపోయారని ఆవేదన వ్యక్తం చేస్తూ, మంగళవారం హనుమకొండ జిల్లాలో పలు ప్రారంభోత్సవాలు ప్రజా పాలన విజయోత్సవ సభకు వస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి శాంతియుతంగా మాజీ సర్పంచులు ముఖ్యమంత్రిని కలిసి పెండింగ్ బిల్లును వెంటనే మంజూరు ఇవ్వాలని వినతి పత్రం అందించాలని అనుకుంటే సోమవారం అర్ధరాత్రి దొంగల్లాగా మాజీ సర్పంచ్లను పోలీసులచె ముఖ్యమంత్రి అరెస్టు చేయించడం దారుణమని తెలుపుతూ మాజీ సర్పంచ్లు అంటే ప్రభుత్వానికి వనుకు పుడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జాటోత్ బాలునాయక్, బంధారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మొరం తరలిస్తున్న వారి పైన చర్యలుతీసుకోవాలి.

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్.

నవంబర్ 19 భూపాలపల్లి వుదయం ప్రతినిధి. అధికారులు నిర్లక్ష్యం మూలంగా మాయమౌతున్న సహజ వనరులు. అక్రమంగా మొరం తరలిస్తున్న వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాటేకుమట్లమండలంలోని బూర్న పల్లి గ్రామశివారు సర్వే నెంబరు 88 ప్రభుత్వ భూమి లో ఉన్న గుట్ట మొరాన్ని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు మొరాన్ని తరలిస్తున్న వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న రెవెన్యూ, మైనింగ్, అటవీ శాఖ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. గత మూడు నెలల క్రితం ఇలాగే విచ్చలవిడిగా మొరం దందా చేసి సహజ వనరులను అక్రమంగా దోచుకుపోతున్న కూడా పట్టించుకునే నాథుడే లేరు. మళ్ళీ గత మూడు రోజుల నుంచి గుట్ట మొరాన్ని ఇష్టానుసారం తరలిస్తున్న వారి పైన అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. టేకుమట్ల మండలం అక్రమమొరం దందాకు అడ్డాగా మారిపోయింది వీరి దందాను అడ్డుకోవడంలో రెవెన్యూ అధికారులు



స్పందించిన దాఖలు కనబడడం లేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నాను ప్రభుత్వ భూమిలో అక్రమంగా జరుగుతున్న దందాను అడ్డుకోవడంలో ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తూ వారికి సహకరిస్తున్నారు. తక్షణమే వారి పైన జెసిబి లపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని లేనట్లయితే సహజ వనరులు కాపాడటం కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని చెప్పేసి అన్నారు.. చిట్యాల సదానందం నరేష్ పాల్గొన్నారు.

# నర్సంపేట అయ్యప్ప స్వామి ఆలయంలో 6వ రోజు అన్నదాన కార్యక్రమం.





నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 18. నర్సంపేట పట్టణంలోని శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్నదానం లో భాగంగా ఐదవ రోజు అన్న దాతలుగా శీలం నాగరాజు స్వరూప దంపతుల ఆధ్వర్యంలో ఆలయం అర్చకులు దేవేష్ శర్మ పూజా కార్యక్రమం నిర్వహించి అధ్యక్షులు సైఫా సురేష్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు దాతలు అందుకొని స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించి స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోష తో జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించినారు. అయ్యప్పలు అన్నదాత సుఖీభవ అని దాతలను దీవించినారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, రాజశేఖర్, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీను, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు మల్యాల రాజు తో పాటు ఆలయ గురుస్వాములు, అర్చకులు, దేశి రాము, శ్రీధర్, మర్రి రాజు మాలదార స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో సహస్రనామా పూజా.

### వికాస తరంగిణి నర్సంపేట ఇంచార్జ్ ఎంవీ కృష్ణారావు.

నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 19.నర్సంపేట పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నేడు సహస్ర నామావళి పూజ కలదు. కావున భక్తులు వికాస తరంగిణి సభ్యులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుచున్నారు. బుధవారం రోజున సాయంత్రం 6 గంటలకు వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో వాసవి కన్యక సహస్రనామాలతో గులాబీల తో పూజ నిర్వహించబడును. కావున వికాస్ తరంగిణి సభ్యులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు నిర్వహించే కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నర్సంపేట భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సహస్రనామ పూజలో భాగస్వాములై తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావలసిందిగా ఎం వి కృష్ణారావు కోరారు.



## ఉచిత వైద్య శిబిరము నిర్వహణ

గద్వాల నవంబర్19 (వుదయం ప్రతినిధి) ఈనెల 22వ తేదీ శుక్రవారం ఉచిత చిన్నపిల్లల గుండె వ్యాధుల వైద్య శిబిరము నిర్వహించనున్నట్లు జిల్లా వైద్యశాఖ అధికారి సిద్ధప్ప మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హృదయ ఫౌండేషన్ హైదరాబాద్ వారు గద్వాల పట్టణంలోని గాంధీ చౌక్ పరిధిలో ఉన్న దూద్ దవాఖానా (కేశమ్మ మెమోరియల్ ఆసుపత్రి) లో నిర్వహించబడుతుందని, ఈ శిబిరము నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో 0-16 సంవత్సరాల పిల్లలకు గుండె సంబంధ పరీక్షలు నిర్వహించబడును అవసరమైన వారికి 2డి ఈసిహెచ్ఓ పరీక్షలు ఉచితంగా చేయబడును. ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప ప్రకటనలో పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9121276741 పద్మాకర్ రావు ను సంప్రదించాలన్నారు.



## రైతు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి, నవంబర్19(వుదయం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని గోర్గల్ గేటు వద్ద నూతనంగా నిర్మించిన, సొసైటీ ఫంక్షన్ హాల్ ని మంగళవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సహకార సంఘ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

బాన్సువాడ, నవంబర్19(వుదయం ప్రతినిధి): పిట్లం మండలం చిన్న కొడప్గల్ లో నూతనంగా నిర్మించిన సహకార సంఘ భవనాన్ని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి, ఏఎంసి చైర్మన్ మనోజ్, సాయి రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కెరీర్ మార్గాలపైనే దృష్టి

### - గేమ్ డిజైన్, యానిమేషన్ రంగాలు వేగంగా వృద్ధి
### - వరల్డ్ యూనివర్శిటీ ఆఫ్ డిజైన్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సంజయ్ గుప్తా

హైదరాబాద్, నవంబర్ 19, 2024: విద్యార్థుల కెరీర్ మార్గాలపైనే దృష్టి పెట్టామని వరల్డ్ యూనివర్శిటీ ఆఫ్ డిజైన్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సంజయ్ గుప్తా తెలిపారు. హైదరాబాదులోని కామిక్ కాన్లో ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు ఒక ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్లో యానిమేషన్, గేమ్ డిజైన్ ప్రాజెక్టుల ద్వారా ప్రాచీన భారతీయ పురాణాలు, ఫ్యూచరిస్టిక్ రాజ్యాలు, జానపద కథలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఈవెంట్కు విచ్చేసిన సందర్శకులు పాత్ర డిజైన్లు, వర్చువల్ రియాలిటీ (వీఆర్) అనుభవాలు, గేమ్ డెవలప్మెంట్ ద్వారా ఆధునిక సాంకేతికత, సృజనాత్మకతతో భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రత్యక్షంగా అనుభవించారని తెలిపారు. భారత్లో ప్రముఖ క్రియేటివ్ విశ్వవిద్యాలయంగా వరల్డ్ యూనివర్శిటీ




ఆఫ్ డిజైన్ పేరుగాంచిందన్నారు. యానిమేషన్, గేమ్ డిజైన్ విద్యలో కొత్త ప్రమాణాలను సెట్ చేస్తున్నామని చెప్పారు. నిపుణులు రూపకల్పన చేసిన మా ప్రాక్టికల్ పాఠ్యాంశాలు విద్యార్థులను వీఆర్/ఏఆర్ గేమింగ్లో ఏఐ, రంగు, కాంతి, ధ్వనుల ద్వారా భావోద్వేగ కథనాలను చెప్పే కళ వంటి ఆధునిక సాంకేతికతలు, పద్ధతులలో నిమగ్నం చేస్తుందన్నారు. కామిక్ కాన్ ఇండియా మా విద్యార్థుల నైపుణ్యాలను ప్రదర్శించడానికి మా విశ్వవిద్యాలయ నిబద్ధతను చాటడానికి సరైన వేదిక అన్నారు. మా యానిమేషన్, గేమ్ డిజైన్ ప్రోగ్రాం భారతదేశంలో మొదటిదిగా నిలిచిన ప్రోగ్రామ్ అన్నారు. పరిశ్రమకు అనుకూలమైన శిక్షణపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఇది డిజిటల్ వినోద భవిష్యత్తుకు విద్యార్థులను సిద్ధం చేస్తుందన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను వణికిస్తున్న చలి పులి

### ఉదయం నుంచి సాయంత్రం వరకు చల్లని గాలులు
### 12 డిగ్రీలకు పడిపోయిన కనిష్ట ఉష్ణోగ్రతలు

ఆదిలాబాద్ నవంబర్ 19 (వుదయం ప్రతినిధి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను చలి పులి వణికిస్తోంది. వారం రోజుల నుంచి కనిష్ట ఉష్ణోగ్రతలు ఆమంతం పడిపోవడంతో ఇంటి నుండి బయటకు వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 12 నుంచి 14 డిగ్రీల మధ్య నమోదవుతున్డగా సాయంత్రం 6 గంటల నుంచే వాతావరణం చల్లబడి చలి తీవ్రత ప్రారంభం అయి ఉదయం 10 గంటల వరకు ఉంటోంది. అదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని భీంపూర్, ఉట్నూర్, నార్నూర్, జైనూర్, తిర్యాణి, నేరడిగొండ, పెంబి మండలాల్లోని ఏజెన్సీ గ్రామాల్లో చలి ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ మండలాల్లో 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గతేడాది ఇదే టైంలో 16 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈ సారి 12 నుంచి 13 డిగ్రీలు నమోదవుతున్నాయి. తిర్యాణి మండలంలోని గిన్నే దారిలో 12 డిగ్రీలు,



చలి మంటలు కాగుతున్న పల్లె జనం

నేరడిగొండలో 12.1, పెంబి 12.6 డిగ్రీలు, హాజీపూర్ 13.2 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సాధారణంగా డిసెంబర్, జనవరిలో జిల్లా వ్యాప్తంగా చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కానీ ఈ ఏడాది నవంబర్ లోనే చలి బెంబలెత్తిస్తోంది. వచ్చే రెండు నెలల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**మరో కాశ్మీర్ గా ఆదిలాబాద్**

అడవుల జిల్లా అయిన ఆదిలాబాద్ వాతావరణం మరో కాశ్మీర్ ను తలపిస్తోంది. ఇక్కడ ఎండలు, చలి రెండూ ఎక్కువగానే ఉంటాయి. ఈ ఏడాది సైతం నవంబర్ లోనే చలి తీవ్రత పెరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు చల్లటి ఈదురుగాలులు వీస్తుండటంతో ప్రజలు బయటకు రావడానికే వణికిపోతున్నారు. తెల్లవారుజామున పొగమంచుతో రోడ్లన్నీ కమ్మేస్తున్నాయి. ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు, పాల వ్యాపారులు, మున్సిపల్ కార్మికులు, పేపర్ బాయ్స్.. ఇలా ఉదయం పూట పనులకు వెళ్లే వారిపై చలి ప్రభావం చూపుతోంది. ఈ ఏడాది వర్షాలు సైతం అధికంగా ఉండడంతో చలి తీవత్ర సైతం అదే స్థాయిలో ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

**జాగ్రత్తలు పాటించాల్సిందే...**

జిల్లాలో రోజురోజుకు చలి పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్లు సూచిస్తున్నారు. చలికాలంలో వృద్ధులు, చిన్న పిల్లలు, ఆస్తమా వ్యాధిగ్రస్తులు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. చలికాలంలో దగ్గు, జ్వరం, జలుబు, శ్వాస సంబంధిత వ్యాధులు, గొంతునొప్పి, ఊపిరితిత్తుల సమస్య వంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయి. ఇప్పటికే చాలా మంది జ్వరాలతో హాస్పిటల్కు పరుగులు తీస్తున్నారు. చలి నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల కేంద్రాల్లో పీహెచ్సీ డాక్టర్లు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. చిన్నపిల్లలను చలి నుంచి కాపాడేందుకు స్వెటర్లు, కాళ్లకు, చేతులకు గ్లౌజ్లు, ముఖానికి మాస్క్ ధరించేలా చూసుకోవాలని చెబుతున్నారు. చిన్నపిల్లలతో కలిసి ఉదయం, సాయంత్రం టైంలో ప్రయాణాలు చేయకూడదని సూచిస్తున్నారు. ఆహారం విషయంలో సైతం జాగ్రత్తలు తీసుకోవాలని, వేడివేడి పదార్థాలనే తినాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

# కార్పొరేటర్ మామిళ్ల రాజు ఆధ్వర్యంలో సీఎం సభకు భారీ ర్యాలీ



హనుమకొండ, నవంబర్ 19(వుదయం జిల్లా ప్రతినిధి) : ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి ఆకాంక్ష మేరకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి తెలంగాణ రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత రెండవ రాజధానిగా వరంగల్ పట్టణం చేయాలని వరంగల్ నగర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఆయన చెప్పారు భారత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రాంగణంలో వేదికగా జరిగిన ఈ సమావేశంలో మన 31 వ డివిజన్ న్యూశాయంపేట నుంచి భారీ ఎత్తున కార్పొరేటర్ మామిండ్ల రాజు సమక్షంలో సుమారుగా 1500 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల మోహన్ రావు ఎనకంటి కుమార్ బొల్లం బిక్షపతి వేల్పుల మల్లయ్య నన్నెబోయిన రాజు గంధతి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కులగణనతో అన్ని వర్గాలకు ప్రయోజనం.!

## – కుల గణనపై కేంద్రం ద్వంద వైఖరి..
## – మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి

హనుమకొండ, నవంబర్ 19(వుదయం జిల్లా ప్రతినిధి) : బీసీ కులగణనతో వెనుకబడిన వర్గాల్లో సామాజిక మార్పు రానున్నదని, అన్ని వర్గాలకు ప్రయోజనం కలుగుతుందని మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మంగళవారం హన్మకొండ కాకతీయ విశ్వవిద్యాలయంలో పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు, జర్నలిజం విభాగ అధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో కుల గణన–సామాజిక న్యాయం అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బ్రిటిష్ పరిపాలన కాలంలోనే దేశంలో కులగణన జరిగిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కులగణన చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. రాజకీయం లేకుండా ప్రజాస్వామ్యం లేదని మంచి చెడు ఆలోచించి ప్రజల మనోభావాలు కనుగుణంగా ప్రభుత్వాలు పనిచేయాలన్నారు. మత, కులరహిత సమాజాన్ని ఆశించేవాన్ని నేనని, కానీ నేడు వాటి ఆదిపత్యవే కొనసాగుతున్నదన్నారు. సమాజ మార్పు కోసం రాజ్యాంగంలో ఇంకా మార్పులు రావాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరారని గుర్తు చేశారు. ఉన్న రాజ్యాంగాన్ని సంరక్షించుకోవాలని ధోరణి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజల్లో వచ్చిన మార్పు కనుగుణంగా సర్వే చేస్తున్నదన్నారు. కులగనన సమాచారం అనేది ఒక టార్చ్ లైట్ గా పనిచేస్తుందని, ఏ వర్గం జనాభా ఎంతో చెప్పటానికి శాస్త్రీయంగా ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. కుల గణన పై కేంద్ర ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తున్నదని, కొన్ని రాష్ట్రాల్లో ఒప్పుకొని ఇతర రాష్ట్రాల్లో వద్దని చెప్పడం విడ్డూరంగా




ఉందన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు స్వాగతించాలన్నారు. కేంద్రం ఏం చేస్తుందో.. రాష్ట్ర పరిధి ఏంటి అనే విషయాలను తెలుసుకొని ముందుకు సాగాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, కుల గణన అమలు చేయడం కోసం కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు. సర్వే అనంతరం దానిని ఆచరణలో పెట్టి అమలు చేస్తే ఫలితాలు వస్తాయన్నారు.

# ధర్మపురిలో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



ధర్మపురి నవంబర్ 19(వుదయం విలేకరి): ధర్మపురి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిపిరిశెట్టి.రాజేష్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి పురస్కరించుకొని పట్టణంలో మంగ ళవారం నంది చౌక్ వద్ద ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చిపిరిశెట్టి. రాజేష్ మాట్లాడుతూ భారత దేశాన్ని ఏక ఛత్రాది పత్యంతో పాలించిన రాజ నీతి జ్ఞురాలు , పరిపాలన దక్షతలో చెరగని ముద్ర వేసుకు న్న మహిళా ప్రధాని ఇంది రాగాంధీ అని,ఆమె దేశాని కి ఎంతో సేవ చేసిందని కొనియాడారు

ఈ కార్యక్రమం లో వేముల రాజేష్, చిలువుల. లక్ష్మణ్, జక్కు. రవీందర్,జె.సుముఖ్,రందేని.మోగిలి, కుంట.సుధాకర్, గుడ్ల.రవి,గాజు.సాగర్,బొల్లారపు.పోచయ్య, గరిగే.రమేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుటుంబ సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలి

## –చిరువ్యాపారులు మార్కింగ్ దాటి రాకూడదు
## –ఆవులను రోడ్లపై వదలకుండా చూడాలి
## –దుకాణదారులు ప్లాస్టిక్ నిషేదించాలి
## –మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

ధర్మపురి నవంబర్ 19(వుదయం విలేకరి):కుటుంబ సమగ్ర సర్వేకు పట్టణ ప్రజలు సహకరించాలని,చిరువ్యా పారులు రోడ్డుపై వార్కింగ్ దాటి రాకూడద ని,పందులను,ఆవులను రోడ్లపై వదలకుండా చూడాలని,ప్లాస్టిక్ నిషేధించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాన్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ పట్టణంలో నిర్వహించే కుటుంబ



సమగ్ర సర్వేలోభాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 15 వాడలకు 38ఈవిల ను నిర్ణయించి 4481 కుటుంబా లలో సర్వే నిర్వహించి 92.26 శాతం పూర్తి చేశామని తెలిపారు. ఇప్పటికి సర్వే చేయని మిగిలిన కుటుంబాలు ఉంటే మున్సిపల్ కార్యాలయనికి వచ్చి సర్వే వివరాలు తెలిపి సర్వే పూర్తికి సహకరించాలని కోరారు.సర్వే పూర్తి చేయడానికి సహకరించిన టీచర్స్ కి కృతజ్ఞతలు తెలిపారు.ట్రాఫిక్ సమస్యలో భాగంగా చిరు వ్యాపారస్తులు రోడ్డుపైకి రాకుండా ఉండడం కోసం మార్కింగ్ వేయడం జరిగినదని,అట్టి మార్కింగ్ దాటి బయటకు రాకుండా ఉండాలని ఒకవేళ ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించి మార్కు దాటి బయటకు వచ్చినచో పెనాల్టీ వేయడం జరుగుతుందని హెచ్చరించారు.పందులను, ఆవులను రోడ్లపై వదలకూడదని వదలడం వలన పుణ్య క్షేత్రానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగు తుందని,ప్రమాదాలు జరుగుతు న్నాయని తెలిపారు.ఆవులను , పందులను బయటకు వదిలినచో యజమానులకు నోటీసులు పంపిస్తామని తెలిపారు. పట్టణంలోని కిరాణా దుకాణా దారులు ప్లాస్టిక్ నిషేధించాలని లేనిచో టీవ్ లను ఏర్పాటు చేసి షాపులపై ఫైన్ విధిస్తామని తెలిపారు.పట్టణఅభివృద్ధికి అందరూ సహకరిం చాలని కోరారు.ఈ కార్యక్ర మంలో మేనేజర్ గంగాధర్,సానీటైజర్ ఇన్స్పెక్టర్ గంగాధర్,మెప్మా పిఎంసి జలందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు అందించే దిశగా సంస్థ కృషి చేస్తుంది

## సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 19( వుదయం ):రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు దగ్ అందించే దిశగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కృషి చేస్తుందని ఆ సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ, ప్రాథమిక వ్యవసాయ సంఘాల కార్యదర్శులు , వ్యవసాయ అధికారులతో జరిగిన సమావేశంలో విత్తన సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్యకలాపాలను ముమ్మరం చేయనట్టు ఆయన తెలిపారు. నాణ్యమైన విత్తనాలు అందించే తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ సహకార సంఘాలు ప్రోత్సహించాలని ఆయన కోరారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత మాట్లాడుతూ రాష్ట్ర తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాలను ప్రాచుర్యం కల్పించాలన్నారు. వ్యవసాయ రంగంలో విత్తనాలదే కీలక భూమిక అన్నారు. తదుపరి జిల్లా సహకార అధికారి సి.హెచ్, మనోజ్



కుమా మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ అయినా తెలంగాణ సీడ్స్ విత్తనాలు రైతాంగానికి అందించడంలో సహకార సంఘాలు తోడ్పాటునందించాలని కోరారు.ఈ సందర్భంగా డి, సి, ఎం, ఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాట్లాడుతూ టీఎస్ సీడ్స్ విత్తనాల విక్రయానికి డి.సీ. ఎం.ఎన్ లు తమ వంతు తోడ్పాటునందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మండల వ్యవసాయ అధికారులు, మరియు ప్రాథమిక వ్యవసాయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉచిత టెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభం...

కోరుట్ల నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఈడిఎం మైనారిటీ శాఖ ద్వారా కోరుట్ల పట్టణంలో మైనారిటీ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ సెంటర్ ను కోరుట్ల లోని ఓరియంటల్ అరబిక్ ఫైజుల్ ఉలూం పాఠశాల రహీం పుర లో ప్రారంభించారు కోచింగ్ తరగతులు 25 నవంబర్ నుండి 24 డిసెంబర్ వరకు నిర్వహించబడతాయి కావున అభ్యర్థులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోగలరు వివరాల కొరకు ఈ నెంబర్ కు 9440857128 కు సంప్రదించగలరని సెంటర్ కోఆర్డినేటర్ యండి ఫసిఉదీన్ షకీల్ ఒక ప్రకటనలో తెలిపారు

# వంజిరి యువకుడు గ్రేట్

కాగజ్‌నగర్, ,నవంబర్19(వుదయం ప్రతినిధి): కాగజ్‌నగర్ మండలం వంజరి గ్రామానికి చెందిన లేండుగురె సురేందర్ నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. మొదటగా ఫైర్ కానిస్టేబుల్, రెండవసారి రైల్వే, ఎస్జిటి గా విధులు నిర్వహిస్తుండగా శనివారం గ్రూప్ 4 ఫలితాలలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ కొలువు సాధించాలనే పట్టుదలతో కష్టపడి చదవడం వలన, అలాగే కుటుంబ సభ్యుల సహకారంతో తనకు నాలుగు ఉద్యోగాలు లభించాయని అన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ 107 వ జయంతి వేడుకలు.



వెంకటాపురం నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) వెంకటాపురం మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద భారత దేశ మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రి, ఉక్కు మహిళా, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి , కేక్ కట్ చేసి ఘనంగా నివాళులర్పించిన వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పిఏసిఎస్ చైర్మన్ చెడెం మోహన్రావు, చిడెం శివ, యువ నాయకులు బాలసాని వేణు, ఎంపీటీసీ సీతాదేవి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# పద్మనాయక వెలమ సంక్షేమ మండలి నూతన కార్యవర్గ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 19( వుదయం ):పద్మనాయక వెలమ సంక్షేమ మండలి నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్లో మర్యాదపూర్వకంగా కలవగా నూతన కార్యవర్గాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆయిల్నేని సాగర్ రావు,ప్రధాన కార్యదర్శి దాన్నపు నేని వేణుగోపాల్ రావు, ఉపఅధ్యక్షులు బండారి దివాకర్ రావు,సూరిగినేని కమలాకర్ రావు, ట్రేజరర్ ఎన్నమనేని రాజ లక్ష్మి నరసింహారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఇమ్మనేని ప్రశాంత రావు, ఆయిల్నేని రవీందర్రావు, ఈసి మేంబర్లు అజయ్ రావు ,అనిల్ కుమార్,మెన్నేని ప్రవీణ్ రావు ,రాంప్రసాద్ రావు, పుణుగోటీ సురేందర్రావు, మేన్నేని సురేందర్రావు, బోయిన్పల్లి హరిప్రియ, అయిల్నేని శ్రీలత,బల్మూరి సరళ,వెలమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# దేశం కోసం ఇందిరా చేసిన సేవలు చిరస్మరణీయం

**ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్**
**దేశ సమగ్రత, సమైక్యతకు ఇందిరాగాంధీ కృషి మరువలేనిది**
**పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల ప్రతినిధి నవంబర్ 19( వుదయం ):భారతదేశం కోసం స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

దేశ సమగ్రత, సమైక్యతకు ఇందిరాగాంధీ చేసిన కృషి మారువలేనిదని మాజీ మంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధి జయంతి సందర్భంగా జగిత్యాలలోని ఇందిరా భవన్లో మంగళవారం నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు



.ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా,నివాళులర్పించి ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో పాల్గొన్నారు.అనంతరం జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ గారి విగ్రహానికి పూలమాల వేసి నాయకులతో కలిసి జీవన్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్ లు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు మాట్లాడుతూ

భారతదేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత మాజీ ప్రధానమంత్రి ఇందిర గాంధీ అని ,దేశం కోసం వారు చేసిన సేవలు మరువలేనివనీ,ఆమె దేశం కోసం ప్రజల సౌకర్యార్థం కోసం బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారని పేర్కొన్నారు.

అదేవిధంగా జాతీయ ఆహార భద్రత ను తీసుకువచ్చిన ఘనత శ ఇందిరాగాంధీ గారికే దక్కుతుందన్నారు. గరీబ్ హఠావో అను నినాదంతో ముందుకు వెళ్ళిన వీర వనిత అని, దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చారని తెలిపారు.

దేశ ప్రతిష్ఠతను ఇనుమడింప చేశారని కొనియాడారు. బూసంస్కరణలు చేపట్టి సాగు చేస్తున్న రైతులకు భూమిపై హక్కు కల్పించారని అన్నారు.

అలిన దేశాల ఉద్యమం, ఐక్యరాజ్యసమితిలో ఇందిరమ్మ పాత్ర మన దేశ ప్రతిష్టను పెంచిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇందిరమ్మ ఇళ్ళు లేని గ్రామం లేదని స్పష్టంచేశారు. పెదల్లో, మహిళల్లో ఆత్మ స్థైర్యం నింపారని వివరించారు. దళిత, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల సంక్షేమానికి ఇందిరాగాంధీ పాటుపడ్డారని పేర్కొన్నారు. ఇందిరమ్మ, రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప నేతలని, వారి త్యాగాలు దేశం మర్చిపోదని జీవన్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్

# దొంగల హల్ చల్

## పట్టపగలే ఓ ఇంట్లో చోరీ




కొత్తగూడ నవంబర్ 19(వుదయం ప్రతినిధి : మండలంలోని ముస్మి పెద్ద తండకి చెందిన లునవత్ చందర్ అనే ఉపాధ్యాయుడీ ఇంట్లో పట్టపగలే దొంగలు చోరీకి పాల్పడ్డారు.
బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం తాము పనుల నిమిత్తం బయటికి వెళ్లగా ఎవరు లేని సమయం చూసి పట్టపగలే తాళం పగలు కొట్టి ఇంట్లో ఉన్న తులం బంగారం , 20,000 రూపాయలు చోరీ చేసి దుండగులు ఎత్తుకెళ్లారని బాధితుడు తెలిపాడు.

## ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతి వేడుకలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్



గద్వాల నవంబర్ 19 (వుదయం ప్రతినిధి)గరీబీ హఠావో నినాదంతో బడుగుల కోసం పరితపించిన ఉక్కు మహిళ, మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ అని గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ అన్నారు. మంగళవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆదేశానుసారం గద్వాల పట్టణంలోని రాజీవ్ మార్గ్ నందు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
అనంతరం వారు మాట్లాడుతూ పేదలకు సంక్షేమం, అభివృద్ధి ని దగ్గరికి చేసి భారతీయుల గుండెలో పదిలంగా నిలిచిపోయారని తెలిపారు. ఆనాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, మధుసూదన్ బాబు,ఖలీం, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ యాదవ్, డిటిడిసి నర్సింహులు, పూడూరు ఈశ్వర్, కొటేష్,జమ్మిచేడు సురేష్, శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ గీతాంజలి ఉన్నత పాఠశాలలో ఘనంగా శ్రీ శక్తి దివాస్ వేడుకలు



అలంపూర్ నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో న్యూ గీతాంజలి ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ వెంకటేష్ మాట్లాడుతూఝాన్సీ లక్ష్మీబాయి అసలు పేరు మణికర్ణిక ఆమె 1828వ సంవత్సరము నవంబరు 19 న జన్మించిందని అన్నారు. అలాగే ఝాన్సీ లక్ష్మీబాయిను భారతదేశం జాతీయ నాయకురాలుగా గుర్తించింది. ఆమె ధైర్య సాహసాలతో చరిత్రలో నిలిచిపోయింది అని తెలిపారు. అందుకే ఝాన్సీ లక్ష్మీబాయిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



అలంపూర్ నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని చౌరస్తా కూడలి నందు ఎర్రవల్లి మండల కేంద్రంలోని మండల పార్టీ అధ్యక్షులు అందెబోయిన్ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం భారత దేశ మొదటి మహిళ ప్రధానమంత్రి ఉక్కు మహిళ భారతరత్న ఇందిరాగాంధీ జయంతి ఘనంగా నివాళు లర్పించడం జరిగినది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ గరీబి హఠావో నినాదంతో బడుగుల కోసం పరితపించిన ఉక్కు మహిళ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి జరుపుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో పేదల పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం పేదలందరికీ సమ న్యాయం జరుగుతుందని నమ్మకం విశ్వాసం మా కుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి, అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రవల్లి మాజీ గ్రామ సర్పంచ్ జోగుల రవి, అలంపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్డాకుల రాము, సోమనాద్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నా పొలం వద్ద క్షుద్ర పూజలు చేయకండీ రా బాబు !

## వాడకూడని పదజాలంతో బోర్డ్స్ ఏర్పాటు చేసిన రైతు



కొత్తగూడ నవంబర్ 19(వుదయం ప్రతినిధి ):రైతు పంట పొలం ఆవరణలో క్షుద్ర పూజలు చేయవద్దంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ రాయలేని పదజాలంతో వినూత్న రీతిలో బోర్డ్స్ ఏర్పాటుచేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే పెగడపల్లి నుండి లాడాయి గడ్డ వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన పొలం దగ్గర ఓ రైతు తమ పంట పొలం ఆవరణలో భయంకరంగా క్షుద్ర పూజల ఆనవాళ్లు కనబడటంతో భయానికి గురైన రైతు తన పొలం వద్ద క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ వాడలేని పదజాలంతో వినూత్న రీతిలో బోర్డ్స్ ఏర్పాటు చేశాడు. ఇలా చేయడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు పోలీస్ యంత్రాంగం మూఢనమ్మకాల నిర్మూలన కు కళాజాత బృందాలచే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ఇలాంటి క్రియలు మాత్రం ఆగడం లేదు. ముఖ్యంగా ప్రతి ఆదివారం రోజున భయంకర శుద్ర పూజల ఆనవాళ్లు తన పంట పొలం వద్దకు వెళ్లాలంటే రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం ఉన్న ఆధునిక యుగంలో మానవుడు సైతం రాకెట్లో అందరి విషయాన్ని అందుకునే హైటెక్ యుగంలో ఈ మూఢనమ్మకాలు ఏంటి అని మండలంలో చర్చించుకుంటున్నారు. ఇదే విషయంపై స్థానిక ఎస్సై కుశకుమార్ ని వివరణ కోరగా మూఢనమ్మకాలని నమ్మకూడదని ఒకపక్క శాఖపరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెబుతూ ఇటువంటి సంఘటనలు చేసేటువంటి వివరాలను మాకు తెలియపరచినట్లయితే సదరు వ్యక్తులపై శాఖ పరమైయినా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్లు,

## గ్రామాలలో ప్రతీ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పనిసరి,
## మన మరుగుదొడ్డి మన ఆత్మగౌరవం,
## ఉత్తమ మరుగుదొడ్లను గుర్తించి ప్రోత్సాహక బహుమతులను ప్రధానం చేయాలి,
## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

నాగర్ కర్నూల్ నవంబర్ 16(వుదయం ప్రతినిధి)ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి అని నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం-2024 సందర్భంగా మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మన 'మరుగుదొడ్డి- మన ఆత్మ గౌరవం'అనే అంశంపై నిర్వహించిన సమావేశానికి నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...... ఈ నవంబర్ 19 నుంచి డిసెంబర్ 10 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలను ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ (ఓడీఎఫ్) ప్లస్ మోడల్ గ్రామాలుగా మార్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నామన్నారు. గ్రామాలలో మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి వాటి నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు సిటిజన్ రిజిస్ట్రేషన్ ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల కోసం 1643 దరఖాస్తులు చేసుకున్నారని, 485 మరుగుదొడ్ల







నిర్మాణానికి అనుమతులను మంజూరు చేయబడినయని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ స్థాయి మండల స్థాయి జిల్లాస్థాయిలో ఉత్తమ మరుగుదొడ్లను గుర్తించి ప్రోత్సాహక బహుమతులను ప్రధానం చేయాలని అధికారులకు సూచించారు.
అన్ని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు అంగన్వాడీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇదివరకే నిర్మించబడిన మరుగుదొడ్లు వినియోగంలో లేకుంటే వాటిని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటికి డ్రైనేజ్ చివరిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ఇప్పటికే నిర్మాణం చేసుకున్న ప్రజలు వినియోగించుకోకుండా ఇతర అవసరాలకు వినియోగిస్తున్న మరుగుదొడ్లను గుర్తించి వాటిని వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని, అందుకు అవసరమైన గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడ కూడా బహిరంగ మల విసర్జనకు ఆస్కారం లేకుండా, ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో మరుగుదొడ్ల వినియోగంపై రంగోలి, ముగ్గుల పోటీలను నిర్వహించి, అవగాహన కల్పించాలని కోరారు. మల్కాపూర్ గ్రామానికి చెందిన భాగ్యమ్మ, అంజనమ్మ, నరసమ్మ, శ్యామలమ్మ, గుడిపల్లి గ్రామానికి చెందిన నిర్మల లకు మరుగుదొడ్ల మంజూరు పత్రాలను అందజేశారు
.

అనంతరం కలెక్టర్ ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మరుగుదొడ్ల అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, డీఈఓ గోవిందరాజులు, డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈలు శ్రీధర్ రావు, సుధాకర్ సింగ్, డి డబ్ల్యు ఓ రాజేశ్వరి, లబ్ధిదారులు, ఎంపీడీవోలు ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

## బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య




అలంపూర్ నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో డిగ్రీ కాలేజీల యాజమాన్యలు నిరవధిక బందుకు పిలుపునివ్వడంతొ ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేస్తామని మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన తెలిపారు. వారికి సంఘీభావంగా బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మంగళవారం అయిజ మున్సిపాలిటీలోని ప్రైవేటు గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులతొ కలసి నిరసన కార్యక్రమాలలో పాల్గొని మద్దతుగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ పరిపాలన చేతకాక విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వక ప్రైవేట్ కాలేజీల యజమాన్యంను రోడ్డుమీదికి తీసుకొచ్చినటువంటి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి హోదాలో కొనసాగే నైతిక హక్కు లేదు అని డిమాండ్ చేశారు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా డిగ్రీ కాలేజీల యజమాన్యాలు బందుకు పిలుపునిచ్చినారంటే రేవంత్ రెడ్డి సిగ్గుండాలని అన్నారు. ఢిల్లీకి మూటలు ఆపి, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులు చదువుకునే ప్రైవేటు కాలేజీల విద్యార్థులకు తక్షణమే పీజీ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థుల చదువు ఆటంకం కలుగుతుందని అన్నారు. మంగళవారం నుంచి మళ్లీ డిగ్రీ కళాశాల యజమాన్యాలు బంధు నిర్వహిస్తామని పరీక్షలు బహిష్కరిస్తామని ప్రకటించడంతో విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని అన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు చెల్లించకపోతే బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో పోరాటంను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల అధ్యక్షుడు మత్తాలి, టౌన్ ప్రెసిడెంట్ మాల వీరేష్, రాజు, సూర్యతేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా పరమశివునికి అన్నాభిషేకం..



నాగర్ కర్నూల్ నవంబర్ 19(వుదయం ప్రతినిధి)కార్తీకమాసము ఆరుద్ర నక్షత్రం సందర్భంగా జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో రామలింగేశ్వర స్వామికి మంగళవారం నాడు వేదమంత్రోచరణల మధ్య రుద్రాభిషేకం,ఆరుద్రోత్సవం భక్తులచే సామూహికంగా వైభవంగా అన్నాభిషేకం చేసినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ప్రదర్శ కాలంలో భక్తులచే కార్తీకదీపం ఆరాధన ఆకాశదీపం ప్రదక్షిణలు, విష్ణు సహస్ర పారాయణ పఠనం నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాగిశెట్టి పుల్లయ్య,చెన్నయ్య,అర్థం రవీందర్,మల్లేష్ భాగ్యలక్ష్మి,వరలక్ష్మి,అనిత, శ్యామ్,విజయ్ కుమార్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# పత్తి జిన్నింగ్ మిల్లు నందు బాల కార్మికుల కోసం తనిఖీ

**7 మంది బాల కార్మికులు పని చేస్తున్నట్లు గుర్తించిన జిల్లా న్యాయ సేవా సంస్థ అధికారిణి గంటా కవిత**



గద్వాల నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మంగళవారం పాన్ ఇండియా బాల కార్మిక రెస్క్యూ లో భాగంగా జిల్లా న్యాయ సేవా సంస్థ అధికారిని గంటా కవిత, బాల రక్ష భవన్ సిబ్బంది, కార్మిక శాఖ అధికారులు కలిసి పత్తి జిన్నింగ్ మిల్లు నందు బాల కార్మికుల కోసం తనిఖీ చేయగా 7 మంది బాల కార్మికులు పని చేస్తున్నట్లు గుర్తించి వారికి బాల కార్మిక నియంత్రణ చట్టం పై అవగాహన కల్పించి, వారిని బాలల సంక్షేమ కమిటీ ముందు హాజరు పరచడం జరిగింది. బాలల సంక్షేమ కమిటీ వారు పిల్లలకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి సఖి కేంద్రంలో ఉంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా సంస్థ అధికారిణి గంట కవిత, బాల రక్ష భవన్ సిబ్బంది పద్మ, లక్ష్మి, అసిస్టెంట్ లీగల్ ఐడీ డిఫెన్ కౌన్సిల్స్ లక్ష్మణ స్వామి, డిప్యూటీ లీగల్ ఐడీ డిఫెన్ కౌన్సిల్స్ శ్రీనివాసులు, చీఫ్ డిప్యూటీ లీగల్ ఐడీ డిఫెన్ కౌన్సిల్స్ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపీకి తీవ్ర గాయాలు

**కర్నూల్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలింపు**



గద్వాల నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) గద్వాల మండలం కురువపల్లి శివారులో గద్వాల్ నుండి కిష్టాపురంకు బయలుదేరిన బులోరా వాహనం డ్రైవర్ పాండు రంగస్వామి మంగళవారం ఉదయం కుర్వపల్లి నుండి పెద్దపల్లి మధ్యలో బొలెరో వాహనం వెళ్తుండగా, గద్వాల నుండి అమరవాయికి బయలుదేరిన ఆర్ఎంపీ డాక్టర్ వడ్ల విజయ్ కుమార్ (40) వెనుక భాగం నుండి బైక్ పై ప్రయాణిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్.వడ్ల విజయ్ కుమార్ బొలెరో వాహనం బైక్ పై ప్రయాణిస్తున్న ఆర్ఎంపికి తగలడంతో ఎడమ కాలికి ఫ్యాక్చర్ అవడం జరిగింది. ఘటన స్థలంలో చూసిన స్థానికులు గద్వాల ఏరియా ఆసుపత్రి తరలించగా, అత్యవసర చికిత్స నిమిత్తమై ఏరియా ఆసుపత్రి డాక్టర్లు కర్నూల్ కు తీసుకెళ్లాలని సూచించడంతో వడ్ల విజయ్ కుమార్ బంధువులు కర్నూల్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించినట్లు తెలిపారు. వడ్ల విజయ్ కుమార్ కాలికి సంబంధించిన ఆపరేషన్ కై మూడు లక్షలు అవసరమవుతుందని బంధువులు తెలిపారు. జరిగిన సంఘటనపై ఆర్ఎంపీ డాక్టర్ వడ్ల విజయకుమార్ బంధువులు గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ లో బొలెరో వాహనం డ్రైవర్ పాండురంగ స్వామి పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో కూడా కురవపల్లి పెద్దపల్లి మధ్యలో చాలా ప్రమాదాలు జరిగాయని ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు గుంతలుగా ఉన్న స్థలంలో శాశ్వతంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆర్ఎంపీ డాక్టర్ విజయకుమార్ బంధువులు తెలిపారు.

# గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు



గద్వాల నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి గంట కవితాదేవి, జడ్పీ కాంతమ్మ, ఉమాదేవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు ముఖ్య అతిథిలు హాజరయ్యారు. విద్యార్థినులు వేసిన ముగ్గుల ప్రాముఖ్యతను జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి గంట కవితాదేవి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె గ్రంథాలయాల ప్రాముఖ్యతపై విద్యార్థినులకు వివరించారు. గ్రంథ పఠనాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ లు వివిధ పాఠశాలల విద్యార్థినులు పాల్గొన్నారు.

# గాయత్రి ఇథనాల్ కంపెనీ పనులు నిలిపి వేయాలి

## జిల్లా కలెక్టర్ బి యం. సంతోష్ కి వినతిపత్రం అందజేసిన జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



అలంపూర్ నవంబర్ 19 (వుదయం ప్రతినిధి)జోగులంబా గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామ రైతులు, ప్రజలు గ్రామ శివారులో సర్వే నెంబర్174/1, 174/%ూ/1, 174ూ2, 174/దీ, 174/దీ% 2.29 ఎకరాల భూమిలో గాయత్రి ఇథనాల్ కంపెనీ పనులు నిలిపి వేయాలని జిల్లా కలెక్టర్ బి యం. సంతోష్ కి జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో రైతులు, ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ

ఇథనాల్ కంపెనీ వలన మా చుట్టూ ప్రక్కల గ్రామాలు కేవలం మా గ్రామానికి 2-3 కి మీ ల దూరంలో వున్న గ్రామాలు చిన్న దన్వాడ, నసనూర్, మాన్ దొడ్డి, చిన్న తాండ్రపాడు, నౌరోజ్ క్యాంపు, వేణి సొంపురం, కేశవరం. ఈ కంపెనీ నుండి వచ్చే జల కాలుష్యం, వాయు కాలుష్యం వలన మా గ్రామాల పంట పొలములు బీడు భూములుగా మారే ప్రమాదమున్నది అన్నారు. ఈ కంపెనీ నుండి విడుదలయ్యే కలుపితమైన నీటి వలన ప్రజలకు అనేక రకమైన రోగములు వచ్చే ప్రమాదమున్నది. ఈ కంపెనీ ప్రక్కనే పెద్ద దన్వాడ గ్రామానికి ప్రభుత్వం దళితులకు 152 ఎకరాలు పంట భూమి ఇచ్చారు. 173 సర్వే నంబర్ చిన్న దన్ వాడ దళితులకు గృహ నిర్మాణం కోసం 2009 సం"లో వరదల సమయంలో ప్రభుత్వం వారు 6 ఎకరాల భూమి ఇచ్చారు. అయినప్పటికీ కంపెనీ వారు పనులు నిలిపివేయకుండా విద్యుత్ స్తంభాలు పాతడం కొరకు వచ్చారని తెలిపారు. ఈ పరిశ్రమ వస్తే తమ గ్రామాలకు రేడియేషన్ సమస్యలు వస్తాయని బాధిత గ్రామాల రైతుల ఆవేదన ఇథనాల్ పరిశ్రమ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రపోజల్ పెట్టకుండానే కేంద్రం అనుమతి ఇస్తదా అన్నారు. వ్యవసాయ భూములలో పరిశ్రమలు పెట్టాలని ఎవరూ అనుమతించరని పూర్తిస్థాయి డీపీఆర్ పంపాలని కలెక్టర్ ను ఎంపీ.డి కే. అరుణమ్మ అడిగారని గుర్తు చేసారు. బాధితులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించకుండా ఇథనాల్ పరిశ్రమ పనులు మొదలు పెట్టొద్దని అన్నారు. నిబంధనల ప్రకారం 10 కిలో మీటర్ లోపు ఎలాంటి గ్రామం ఉండకూడదు, సాగు లోకి ఉన్న భూములు ఈ ఫ్యాక్టరీ కి వాడకూడదు, ప్రభుత్వం వేసిన రోడ్డు ఈ యొక్క ఫ్యాక్టరీ కి ఉండకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు జయరామ్ రెడ్డి, నారాయణ, నరసింహులు, తిమ్మప్ప, శేషి రెడ్డి, జేమ్స్, దిలీప్ రెడ్డి, వీరభద్రయ్య, సత్యనారాయణ, రాజశేఖర్, శ్రీను, హనుమంతూ, సుధాకర్ గౌడ్, రాఘవ రెడ్డి,సవారీ, విష్ణు వర్ధన్ రెడ్డి, బాబు రావు, నరసింహా గౌడ్, గాలి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

### జిల్లా కలెక్టర్ బి యం. సంతోష్



అలంపూర్ నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) పత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా టోకెన్లు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం ఉండవల్లి శివారులోని వరసిద్ధి వినాయక పత్తి మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిల్లులో రైతులు తెచ్చిన పత్తి నాణ్యతను పరిశీలించారు. ప్రత్యేకంగా పత్తి తేమ శాతాన్ని తేమమీటర్ ద్వారా తనిఖీ చేశారు. రైతులు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కొనుగోలు కేంద్రాలకు పత్తిని ఆరబెట్టి తీసుకొని వస్తే గిట్టుబాటు ధర లభిస్తుంది అన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ పెరగకుండా రైతులకు టోకెన్లు జారీ చేయాలని, టోకెన్లో సూచించిన విధంగా ఆయా తేదీలలో మాత్రమే రైతులు మిల్లులోకి అనుమతించి కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసి, సేకరించిన ప్రతి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అలాగే రైతుల వివరాలు తెలిపే చార్ట్ సిద్ధం చేయాలని, అందులో రైతుల సంఖ్య, వారు కలిగి ఉన్న పత్తి పరిమాణం, రైతు పేరు, ఫోన్ నంబర్, ఎకరాల సంఖ్య, మిల్లుకు తీసుకువచ్చే పత్తి పరిమాణం వంటి వివరాలు ఉండాలి వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. ఈ జాబితాను మార్కెటింగ్ అధికారి, పోలీసు శాఖ, సీసీఐ అధికారులకు, మిల్లర్లకు అందజేయాలని, జాబితాలో ఉన్న వివరాల ఆధారంగా మాత్రమే రైతులను మిల్లులోకి అనుమతించాలని అన్నారు. ప్రతి రైతును ఒక రోజు ముందు ఫోన్ ద్వారా సంప్రదించి, వారి పత్తిని మిల్లుకు తీసుకొని రావలసిందిగా తెలియజేయాలని అన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి పత్తి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, సీ.సి.ఐ. ప్రతినిధి రాహుల్, సంబంధిత అధికారులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలి.... జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



కోదాడ,మునగాల నవంబర్ 19 (వుదయం ) మునగాల మండల పరిధిలోని మాధవరం లో పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ వారు పెంచుతున్న నర్సరిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయిల్ పామ్ నర్సరికీ ఇతర దేశాల నుండి వచ్చే మొక్కల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొక్కల పెంపకం లో తీసుకుంటున్న జాగ్రత్తలు, మెలుకువలు తదితర అంశాల పైన క్షుణం గా పరశీలించారు. నాణ్యత లేని మొక్కలను గుర్తించి నర్సరీ లోనే కాల్చి వేయాలని చెప్పారు. రైతులకు ఆరోగ్యకరమైన, నాణ్యమైన, మొక్కలను సరఫరా చేస్తే మంచి దిగుబడులు సాధిస్తారని అన్నారు. మొక్కల పెంపకం లో అలసత్వంవహించకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య, సాంకేతిక ఉద్యాన అధికారి మహేష్, పతంజలి డి జి ఎం బి యాదగిరి, మేనేజర్ జె హరీష్, నర్సరీ ఆఫీసర్ స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ బరిలోకి యువత...



ముధోల్, నవంబర్19 (వుదయం ప్రతినిధి)గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాల్గొనడానికి యువత ఉత్సాహం చూపిస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీలలో పనిచేస్తున్న యువకులు సర్పంచులుగా తమ భవితవ్యం పరీక్షించుకోవడానికి సిద్ధమవుతున్నారు. ముధోల్ మండలం విట్టోలి తాండ గ్రామానికి చెందిన రాథోడ్ గణపతి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేయడానికి ముందుకు వెళుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నానని, అను నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేశానని రాబోయే రోజుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థం సేవలు అందిస్తానని వెల్లడించారు.

### 27వ వసంతంలోకి అడుగు పెట్టబోతున్న రౌడీ హెయిర్ స్టైల్ ప్రోపరేటర్ విజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు



(గద్వాల నవంబర్ 19 వుదయం ప్రతినిధి )జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీ 8వ వార్డుకు చెందిన ఎం రాములు రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త( రౌడీ హెయిర్ స్టైల్) ఆయన కుమారుడు విజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్టు రామాంజనేయులు అలియాస్ మధు రాములు వెంకటేశ్వరి దంపతుల పెద్ద కుమారుడు 26 పూర్తి చేసుకొని 27వ అంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఎన్నటికీ తరగని ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సుఖశాంతులను ప్రసాదించాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంబుజా సిమెంట్ లిమిటెడ్ కాంట్రాక్టర్ సమావేశం...






మెట్ పల్లి నవంబర్ 19 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణంలో అంబుజా సిమెంట్ లిమిటెడ్ కాంట్రాక్టర్ కోసం సమావేశం నిర్వహించింది మహా లక్ష్మి సిమెంట్ ఏజెన్సీలు శ్రీశ్రీనివాస సిమెంట్ ఏజెన్సీలు మెట్పల్లికి చెందిన మా బిల్డర్ కాంట్రాక్టర్లు ప్రజలకు మంచి నాణ్యత గల నిర్మాణం పొంది వాళ్ళ సంతృప్తి పరిచేలా అంబుజా సిమెంట్ నిర్మాణ పనులు ఉంటాయని నీవ్ అభియాన్ కింద స్కిల్ బిల్డింగ్ వర్క్షాప్ మంచి నిర్మాణ పరాక్రమాల గురించి ప్రసిద్ధి చెందిన ఇంజనీర్ పవన్ కృష్ణ వివరించారు ఈసమావేశంలో సేల్స్ ఆఫీసర్ నవీన్ కుమార్ టెక్నికల్ ఇంజనీర్ కృష్ణ డీలర్ రాజు శ్రీనివాస్ కాంట్రాక్టర్ లు పాల్గొన్నారు

# ముదిరాజ్ మహాసభ ముఖ్య నేతల సమావేశం..



మెట్ పల్లి నవంబర్ 19 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ ఆర్ బి సమావేశ మందిరంలో కోరుట్ల నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ముఖ్య నేతల సమావేశం ఏర్పాటు చేసి నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉత్సవాల ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని పోస్టర్ ను ఆవిష్కరించారు ఇట్టి ఆవిష్కరణ లో భాగంగా రాష్ట్ర కార్యదర్శి తోకల రాజేశ్వర్ జిల్లా గౌరవ సలహాదారులు డాక్టర్ ఆనంద్ బాబులు పాల్గొన్నారు ఈసందర్భంగా రాష్ట్ర కార్యదర్శి తోకల రాజేశ్వర్ మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో మొదటి అంశం బిసి రిజర్వేషన్ కుల గణన సంపూర్ణంగా పూర్తి చేసి బీసీలకు రిజర్వేషన్ పెంచాలని ముదిరాజులకు జనాభా తగ్గట్టుగా వాటా ఇవ్వాలని రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం బీసీలకు కేటాయించాలని అభయస్థములు పేర్కొన్న హామీ ప్రకారం ముదిరాజ్ లను బీసీ డీ నుండి బీసీ ఏ లోకి పునరుద్ధరణ చేసి తక్షణమే దాని బీసీ లొ ఏ చేర్చాలన్నారు అలాగే ముదిరాజులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధి కేటాయించాలని అలాగే ఇప్పుడు సర్వే నిర్వహిస్తున్న కులగణలో ముదిరాజులకు ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు నవంబర్ 21న దశాబ్ద ఉత్సవాల పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పట్టణాలలో ముదిరాజ్ జెండా ఎగురవేయాలని అదేవిధంగా ముదిరాజులు సంబరాలు జరుపుకోవాలన్నారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తోకల రాజేశ్వర్ జిల్లా గౌరవ సలహాదారు డాక్టర్ ఆనంద్ బాబు కౌన్సిలర్ యామ రాజయ్య న్యాయ సలహాదారులు వెలుమల రాంబాబు మారంపల్లి శ్రీనివాస్ చిట్యాల లక్ష్మణ్ చేగుంట శ్రీనివాస్ పాతర్ల విజయ్ నేమురి లక్ష్మణ్ తోకల సత్యనారాయణ దండవేణి రాజేందర్ చిన్నయ్య బోయిన హనుమాన్లు సాగర్ రమేష్ మారంపల్లి సాయన్న లూలకు సురేష్ రాజన్న నర్సయ్య జయరాజ్ తదితర ముదిరాజులు పాల్గొన్నారు


# దేశ సమగ్రత ను కాపాడడం లో ఎక్కడా వెనక్కి తగ్గని నాయకురాలు ఇందిరా గాంధీ..

## జగిత్యాల అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తా... అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తా. ఎమ్మెల్యే సంజయ్ కుమార్




జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 19 ( వుదయం ) :దేశ సమగ్రత ను కాపాడడం లో ఎక్కడా వెనక్కి తగ్గని నాయకురాలు ఇందిరా గాంధీ అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణలోని పొన్నాల గార్డెన్స్ లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు 2024 కార్యక్రమం లో భాగంగా భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి,భారత రత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. పూల మాలలు వేసి కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించినారు .అనంతరం జగిత్యాల పట్టణానికి చెందిన 170 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 47 లక్షల రూపాయల విలువగల చెక్కులను,12 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి,షాది ముభారాక్ ద్వారా మంజూరైన 12 లక్షల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరా గాంధీ సేవలు,అభివృద్ధి పనులు,సంస్కరణలు మహిళలకు, బడుగు బలహీన వారందరికీ ఆదర్శం అని అన్నారు. కాంగ్రెస్ హయం లో నా స్వంత గ్రామం అంతర్గం లో దళిత ప్రజల కోసం 8 ఎకరాల భూమినీ ఇళ్ళ స్థలాల కోసం ఇవ్వడం జరిగింది అని తెలిపారు.మొదటి నుండి నాది కాంగ్రెస్ రాజకీయ కుటుంబం అనుభవం తో నేను రాజకీయాల్లోకి అడుగు పెట్టను అని అన్నారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కొరకై నేను కాంగ్రెస్ పార్టీలో చేరాను కానీ కొందరు నా స్వలాభాల కోసం చేరారని అపోహలతో నిందిస్తున్నారు.అభివృద్ధిలో భాగంగాత్వరలోనే 40 కోట్ల నిధులతో జగిత్యాల పట్టణం లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం ఆల్రెడీ 9 కోట్ల పనులకు టెండర్ లు పూర్తి అయ్యాయి అని అన్నారు. రాష్ట్రంలోనే ఎక్కడ లేని ఇదంగా 4520 డబల్ బెడ్ రూం ఇండ్ల తో 20 వేల మంది నిరుపేద ప్రజలకు త్వరలోనే అందించానున్నాం అని అన్నారు. 34 కోట్ల తో డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలు పనులు జరుగుతున్నాయి అని అన్నారు.జగిత్యాల అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తా.... అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తా.నన్ను విమర్శించే నాయకులు వారి నియోజకవర్గం లో జగిత్యాల లో ఒక్క వార్డులో వచ్చిన డబల్ ఇండ్లు వారి నియోజకవర్గాల్లో నిర్మించలేదు.ఆందోళన,విమర్శలతో అభివృది సాధ్యం కాదు అని ముఖ్యమంత్రి తో కలిసి పనిచేస్తూ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తాన్ అని అన్నారు.రాష్ట్రం లోనే అత్యధిక పల్లె,బస్తీ దవాఖానాలు జగిత్యాల కు మంజూరు అయ్యాయి. మెడికల్ కాలేజీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ తో పేద మధ్యతరగతి ప్రజలకు చాలా ఉపయోగంగా ఉంటుంది అని తెలిపారు.సమగ్ర కుటుంబ సర్వే తో బడుగు బలహీనర్గాలకు తగిన న్యాయం జరుగుతుంది అని తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల పథకం లో భాగంగా పాఠశాల లో మౌలిక సదుపాయాలు మెరుగు పరిచాం అని అన్నారు.5 గ్యారంటీ లు అమలు తో ఆడబిడ్డల కళ్ళలో ఆనందం కలిగింది అని అన్నారు.ప్రజల అభీష్టం మేరకే తెలంగాణ రాష్ట్రంలో పాలన.రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో దాదాపు 3 కోట్ల వరకు సిఎం సహాయ నిధి చెక్కులు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయ్యాయి.గత పథకాలు అమలు చేస్తూనే నూతన గ్యారంటీ లను అమలు చేస్తున్న ఘనత రేవంత్ రెడ్డిది అని కొనియాడారు.రాబోయే రోజుల్లో మరిన్ని అభివృది సంక్షేమ పథకాలు అమలు చేస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్లు కూసరి అనిల్ , రాం , మల్లికార్జున్, కో ఆప్షన్ సభ్యులు,నాయకులు,మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా లోన్ కట్టాలని అడిగితే బెదిరిస్తున్నారు



బెల్లంపల్లి, నవంబరు19 (వుదయం ప్రతినిధి) డ్వాక్రా లోన్ కిస్తీలు కట్టాలని అడిగితే బెల్లంపల్లి పట్టణానికి చెందిన సాజిద్, వాజిద్ అనే ఇద్దరు అన్నదమ్ములు బెదిరిస్తున్నారని 6,7వ వార్డు ఆర్పీ రజిత అన్నారు.మంగళవారం పట్టణంలోని సుభాష్ నగర్ లో ఆర్పీ రజిత విలేకరులతో మాట్లాడుతూ..బెల్లంపల్లి పట్టణంకు చెందిన సాజీద్, వాజీద్ అనే ఇద్దరు అన్నదమ్ములు గత కొన్ని నెలల క్రితం డ్వాక్రాలోన్ తీసుకున్నారు, తీసుకున్న లోన్లు నెల నెలా సక్రమంగా కట్టడం లేదు, లోన్ కట్టాలని అడిగితే నన్ను బెదిరింపులకు గురిచేస్తూన్నారని, ఫోన్ చేసి నోటికి వచ్చినట్లు భూతులు తుడుతున్నారు, నపైనే లేనిపోని అనవసరమైన ఆరోపణలు చేస్తు మానసికంగా వేదిస్తున్నారని ఆరోపించారు. గత కొన్ని నెలలుగా ఏదో రకంగా తనను హింసపెట్టడానికి ఎన్నో సార్లు ప్రయత్నం చేశారు, గత నెల గ్రూపులోని మహిళల సంతకాలు ఫోర్జరీ చేసి అధికారులను తప్పుదోవ పట్టించారు, మానసికంగా వేదిస్తూ బాధపెడుతున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని అధికారులను వేడుకుంది. లేనిచో వాళ్ళ వళ్ళ నాకు ప్రాణహాని ఉంది దయచేసి నన్ను వాళ్ళ భారీ నుండి కాపాడాలని కన్నీరు పెట్టుకుంది. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో, బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్టేషన్ ఆమె ఫిర్యాదు చేశారు.

# హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన



కాసిపేట నవంబర్ 19 (వుదయం విలేకరి) హిందు చైతన్య వేదిక ఆధ్వర్యంలో మరో శుభ కార్యక్రమం చేపట్టారు దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం కొన్ని సంవత్సరాలు ముందు పెద్దపూర్ కోలం గూడెం లో దేవాలయం నిర్మాణం చేపట్టారు కానీ అందులో విగ్రహ ప్రతిష్ఠ చేయలేదు. కొన్ని సంవత్సరాలు గా పెద్దపూర్ కోలం గూడెం ప్రజలు ఆంజనేయస్వామి విగ్రహం కోసం ఎదురు చూస్తున్నారు విగ్రహం విషయం గ్రామస్తులు, హిందూ చైతన్య వేదిక సభ్యుల దృష్టికి తీసుకురావడంతో ప్రతి దేవాలయం ఒక్క పుణ్యక్షేత్రం ల భావించి ప్రతి మంగళవారం ఒక్క దేవాలయం లో పంచామృతం అభిషేకం కార్యక్రమం చేపడుతున్న వారు పెద్దపూర్ కోలం గూడెం ప్రజల కోరిక మేరకు హిందు చైతన్య వేదిక సభ్యులు ఆంజనేయస్వామి విగ్రహం అందించి మంగళవారాన్ని పురస్కరించుకొని విగ్రహ ప్రతిష్ట చేశారు దాతల సహకారంతో భక్తులందరికీ అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు తమ గ్రామానికి విగ్రహం అందించి ఘనంగా విగ్రహ ప్రతిష్ట చేయడం తో . పెద్ద పూర్ కోలం గూడెం ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక సభ్యులు మంచి నీళ్ల గణేష్ కుమార్ కుంరం లాల్ గజానంద్ పణగంటి కృష్ణ మోహన్ వెడ్మా బాపు రావ్ వెల్మ రాజేశ్వర్ రెడ్డి రోడ్డ లక్ష్మి కోడప భీమ్ రావ్ మనోజ్ ఎలం రాజ్ కుమార్ పెంచాల రాజ్ కుమార్ కొమురవెల్లి సత్యనారాయణ గుండా శ్రీనివాస్ కనక రాము కుర్సెంగ అచ్యుత్ రావ్ గ్రామస్తులు ఆత్రం, మహేష్, ఆత్రం భీమ్ రావ్, టెకం రాజు, ఆత్రం భీమ్ రావ్, టెకం. భీమ్ రావ్, టెకం రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన లంబాడాలపై కేసులు ఎత్తివేయాలి



ఖానాపూర్,నవంబర్ 19(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలం, లగచర్ల గిరిజన లంబాడి కులస్తులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని లంబాడీ హక్కుల జాగృతి సమితి మండల అధ్యక్షులు బి.సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు.గిరిజన లంబాడి కులస్తులపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆ జాగృతి సాగుచేసుకుంటున్న సమితి నాయకులు మంగళవారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు.వారు మాట్లాడుతూ తరతరాలుగా గిరిజన లంబాడీలు సాగు చేసుకుంటున్న భూములను ప్రభుత్వం ఫార్మా కంపెనీలకు కట్టబెట్టడానికి ప్రయత్నించడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వక అధ్యక్షులు దినేష్ నాయక్,ఉపాధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్,బాదావత్ రాజు,భరత్ నాయక్, బీవిఎస్,కైలాష్,జబ్బర్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఎనుముల రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



రాయపర్తి నవంబర్ 19 (వుదయం ప్రతినిధి ): ఇందిరా మహిళా శక్తి సభకి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నీ హెలిప్యాడ్ వద్ద సహచర ఎంమ్మెల్యే లతో కలిసి పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి స్వాగతం పలికారు. వీరి వెంట రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ సిసి సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలకు స్వపరిపాలన అందించిన గొప్ప నేత ఇందిరా గాంధీ...



కోరుట్ల నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జువ్వాడి భవన్ లో మంగళవారం ఇందిరా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు అందులో భాగంగా ముందుగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని భారతరత్న ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా అమే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగిందని దేశాన్ని నడిపించిన చరిష్మా గల రాజకీయ నాయకులలో ఇందిరా గాంధీ అగ్రగణ్యులని ఉక్కు మహిళా భారత తొలి మహిళా 1959 లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మొదలైన ఆమె రాజకీయ ప్రస్థానం పేదరిక నిర్మూలన కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి దేశ ఆర్థిక పరిస్థితిని చక్క బెట్టిన గొప్ప సంఘ సంస్కర్త ఇందిరా గాంధీ అని ప్రజా సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించుకొని దేశ ప్రజల కోసం స్వపరిపాలన అందించిన గొప్ప నేత ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిన మహానీయురాలు 1984 అక్టోబర్ 31 న ఇందిరా గాంధీ తుది శ్వాస విడిచారు భారతీయ మహిళలకు రాజకీయ రంగంలో వారి శక్తి సామర్థ్యాలను తెలియజేస్తూ నాటికి నేటికి దశ దిశ చూయించిన గొప్ప మహిళా నాయకురాలు ఇందిరా గాంధీ నేడు లేని లోటు తీర్చలేనిదన్నారు ఐరన్ లేడీ ఆఫ్ ఇండియా గా పిలువబడే ప్రజా నాయకురాలు ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకుల ప్రజల హృదయాల్లో ఎప్పటికి చిరస్మరణీయులు ఉంటారన్నారు ఇట్టి జయంతి కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మ్యాకల నర్సయ్య 32వ వార్డ్ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్ మాజీ కౌన్సిలర్ సోగ్రాభి ఏఆర్ అక్బర్ నేమూరి భూమయ్య చిట్యాల లక్ష్మీనారాయణ చింత రూపాలత అశోక్ ముక్కెర లింబాద్రి రియాజ్ పెరుమాండ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## భాస భూమయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన కృష్ణారావు

కోరుట్ల నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాస భూమయ్య అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మంగళవారం వెంకటాపూర్ గ్రామంలో భూమయ్య మృతి దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు బాస భూమయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కృష్ణారావు అన్నారు ఈ పరామర్శలు జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణ రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం రవీందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎండి నబి పిట్టల రమేష్ ఎండి నసీర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ జర్నలిస్టుల యూనియన్ సభ్యత్వ నమోదు ప్రారంభం

**-ఈ నెల 30 వరకు సభ్యత్వ నమోదు**



హైదరాబాద్ వుదయం ప్రతినిధి నవంబర్ 19:హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్- రి.నెం బి 2794, (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ -టీడబ్ల్యూజేఎఫ్ అనుబంధం) యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నేడు రాష్ట్ర సచివాలయంలో ప్రారంభమయింది. ఈ కార్యక్రమానికి టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెచ్ యూజే అధ్యక్షుడు బి.అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు హెచ్ యుజే సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ... టీడబ్ల్యూజేఎఫ్ అనుబంధ యూనియన్ గా కొనసాగుతున్న హెచ్ యూజే చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టిడబ్ల్యూజేఎఫ్, హెచ్ యూజే యూనియన్లు నిరంతరం కృషి చేస్తున్నాయని చెప్పారు. హైదరాబాద్ నగరంలోని జర్నలిస్టుల సమస్యలపై నికరంగా పనిచేసే యూనియన్ హెచ్ యుజే మాత్రమేనని మామిడి సోమయ్య అన్నారు. హెచ్ యుజే అధ్యక్షుడు అరుణ్ కుమార్ మాట్లాడుతూ, చారిత్రాత్మకమైన హెచ్ యుజేకు జర్నలిస్టుల మద్దతు సంపూర్ణంగా ఉన్నదని చెప్పారు. ఈనెల 30వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. టిడబ్ల్యూ జే ఎఫ్ ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, మాట్లాడుతూ హెచ్ యు జే టీం కు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. జర్నలిస్టుల్లో విశ్వాసం నింపేలా హెచ్ యు జే పని చేయాలని టిడబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ అకాంక్షించారు.

టిడబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిరాధిక మాట్లాడుతూ, సంఘంలో మహిళా జర్నలిస్టుల ప్రాధాన్యత పెరగాల్సి ఉందనీ,ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

తొలి సభ్యత్వాన్ని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్యకు హెచ్ యు జే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, బి. జగదీష్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ యు జే నాయకులు రాజశేఖర్, నవీన్, పద్మరాజు, నాగవాణి, ప్రశాంత్, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు...



కోరుట్ల నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య నిర్వహించారు ఈసందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి నాగరాజ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట్ల అంజయ్య సీనియర్ నాయకుడు పుంద్ర నారాయణరెడ్డి లు మాట్లాడుతూ ఈరోజుకు కూడా ప్రతిరోజు ఇందిరమ్మ పేరు తల్చుకుంటు ఉంటున్నాం అంటే ఎంత గొప్ప నాయకురాలో తెలుసుకోవచ్చునని ఇందిరమ్మ పేరుతో ఇండ్లు ఇచ్చాం ఇందిరా క్రాంతి పథకం ద్వారా వడ్లు కొనుగోలు చేస్తున్నామని దేశంలో మహిళలకు అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పిస్తూ మహిళలకు విద్యను అందించడంలో ఎంతో కృషి చేసింది ఇందిరా గాంధీ అని మాజీ ప్రధాని ఇందిరా గాంధీ భూ సంస్కరణలు బ్యాంకుల జాతీయికరణ చేసి మన దేశంలో ఆనాడే విదేశీ వస్తువులను బహిష్కరించిటువంటి వీర వనిత ఇందిరా గాంధీ అని 1975 లో ఇండ్లు లేని పేద ప్రజలకు ఇండ్లు అందించారని భూమి లేని నిరుపేదలకు భూమినీ అందించారని ల్యాండ్ సీలింగ్ చట్టం ద్వారా భూస్వాముల నుండి భూమినీ తీసుకొని పేద ప్రజలకు అందించాలని గొప్ప గొప్ప నిర్ణయాలు తీసుకున్న చరిత్ర ఇందిరా గాంధీ దేనని అలాగే గతంలో మనం నిర్బంధాల మధ్య ఇందిరా గాంధీ జయంతి అలాగే విగ్రహవిష్కరణలు చేసుకున్నాం కానీ ఈరోజు ఇంత సంతోషంగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు భారతదేశన్ని అభివృద్ధి చేయాలనీ శాంతి భద్రతల విషయంలో దేశ రక్షణ కోసం ఆమె చేసిన కృషి చాలా గొప్పదని అటువంటి మహానీయురాలి జయంతి కార్యక్రమాంలో పాల్గొని నిర్వహించడం మన అందరి అదృష్టంగా భావిస్తున్నామని ఇందిరా గాంధీ గారి చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం స్వీట్ పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేగ్యారపు శ్రీహరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెలిచాల సత్యనారాయణ ఏస్సీ సెల్ అధ్యక్షులు పంబాల శంకర్ బీసీ సెల్ అధ్యక్షులు లింగ గౌడ్ లింగారావు గడ్డం స్వామి రెడ్డి వాకిటి రాజారెడ్డి వంగ మహేష్ రాములు కూన శ్రీనివాస్ తలారి మోహన్ కూన అశోక్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం సభను విజయవంతం చేయండి...

వేములవాడ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు అభిమానులు భారీగా తరలి రావాలి...



కోరుట్ల నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) ఈ నెల 20 వ తేదీ బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన నేపథ్యంలో మేడిపల్లి కథలాపూర్ మండలాల పర్యటనలో ఉన్న ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇందులో భాగంగా మంగళవారం కథలపూర్ మండల కేంద్రంలో గల ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు సమావేశానికి ముందు ఇందిరాగాంధీ గాంధీ జయంతి సందర్భంగా మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అమే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన గల్ఫ్ లో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సహాయం అందించడం చేనేత కార్మికుల కోసం యారన్ డిపో జిల్లా ఎస్పీ కార్యాలయం ప్రారంభోత్సవం 126 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం మిడ్ మానేర్ భూనిర్వాసితుల కోసం 4,696 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 237 కోట్ల నిధులను మంజూరు చేస్తూ తీసుకున్న నిర్ణయాల పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు జగిత్యాల జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనుబంధ సంఘాల విభాగాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వేములవాడ సిరిసిల్ల ప్రాంత ప్రజల సమస్యలను కష్టాలను పట్టించుకోకుండా నిర్లక్ష్య చేశారని గడిచిన పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేశారని ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలు మెచ్చిన ప్రజా పాలనను కాంగ్రెస్ సర్కారు కొనసాగిస్తుందని బుధవారం వేములవాడలో రాజన్న సాక్షిగా నిర్వహించబోయే బహిరంగ సభకు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు ప్రజలు హాజరయ్యే విధంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని కోరారు ఈకార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేగ్యారపు శ్రీహరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెలిచాల సత్యనారాయణ పులి హరి ప్రసాద్ గంగాధర్ ఏస్సి సెల్ అధ్యక్షులు పంబాల శంకర్ బీసీ సెల్ అధ్యక్షులు లింగ గౌడ్ లింగారావు గడ్డం స్వామి రెడ్డి వాకిటి రాజారెడ్డి వంగ మహేష్ రాములు కూన శ్రీనివాస్ తలారి మోహన్ కూన అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ టాయిలెట్ల దినోత్సవం...




కోరుట్ల నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) నవంబర్ 19న ప్రపంచ టాయిలెట్ల దినోత్సవం సందర్భంగా కోరుట్ల మున్సిపాలిటీ లో ఉన్న పబ్లిక్ టాయిలెట్ల దగ్గర ప్రపంచ టాయిలెట్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు దానిలో భాగంగా పబ్లిక్ టాయిలెట్ ల వద్ద ఉండే కేరటేకర్ లను కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి శాలువా లతో సన్మానించారు మునిసిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు ప్రపంచ టాయిలెట్ల దినోత్సవం సందర్భంగా మంగళవారం సుమారు 30 మంది ఆటో డ్రైవర్లు సభ్యులు బస్టాండ్ సమీపం వద్ద గల టాయిలెట్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు ఈ క్యాంపియన్ లో భాగంగా కోరుట్ల పట్టణ ప్రజలు పరిసర ప్రాంతాల నుంచి కోరుట్ల పట్టణానికి వచ్చేటటువంటి ప్రజలు పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించుకుని కోరుట్ల పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చడం కొరకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గొనేల మహేష్ ఆటో యూనియన్ సంఘ సభ్యులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నాణ్యమైన విత్తనాలు అందించే దిశగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కృషి...

రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి



కోరుట్ల నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు అందించే దిశగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కృషి చేస్తుందని ఆ సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ ప్రాథమిక వ్యవసాయ సంఘాల కార్యదర్శులు వ్యవసాయ అధికారులతో జరిగిన సమావేశంలో విత్తన సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్యకలాపాలను ముమ్మరం చేయనట్టు ఆయన తెలిపారు నాణ్యమైన విత్తనాలు అందించే దిశగా తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ సహకార సంఘాలు ప్రోత్సహించాలని ఆయన కోరారు అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ రాష్ట్ర తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాలను ప్రాచుర్యం కల్పించాలన్నారు వ్యవసాయ రంగంలో విత్తనాలదే కీలక భూమిక అన్నారు అనంతరం జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ అయినా తెలంగాణ సీడ్స్ విత్తనాలు రైతాంగానికి అందించడంలో సహకార సంఘాలు తోడ్పాటునందించాలని కోరారు అనంతరం డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ టీఎస్ సీడ్స్ విత్తనాల విక్రయానికి డీసీఎంఎస్ లు తమ వంతు తోడ్పాటునందిస్తారని తెలిపారు ఈకార్యక్రమంలో జిల్లాలోని మండల వ్యవసాయ అధికారులు ప్రాథమిక వ్యవసాయ కార్యదర్శులు పాల్గొన్నారు

# ఇందిరా గాంధీ జయంతి వేడుకలు...

**170 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 47లక్షల రూపాయల నిధుల మంజూరు...**
**12 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ...**
**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



కోరుట్ల నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్స్ లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు 2024 కార్యక్రమంలో భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి భారత రత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా అమే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం జగిత్యాల పట్టణానికి చెందిన 170 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 47 లక్షల రూపాయల విలువ గల చెక్కులను 12 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాది ముభారాక్ ద్వారా మంజూరైన 12 లక్షల రూపాయల విలువ గల చెక్కులను అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడడంలో ఎక్కడా వెనక్కి తగ్గని నాయకురాలు ఇందిరా గాంధీ అని ఇందిరా గాంధీ సేవలు అభివృద్ధి పనులు సంస్కరణలు అందరికీ ఆదర్శమన్నారు కాంగ్రెస్ పార్టీ హయంలో అంతర్గం గ్రామంలోని దళిత ప్రజల కోసం 8 ఎకరాల భూమినీ ఇళ్ళ స్థలాల కోసం ఇవ్వడం జరిగిందని మొదటి నుండి నాది కాంగ్రెస్ కుటుంబమేనన్నారు త్వరలోనే 40 కోట్ల నిధులతో జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు 9 కోట్ల పనులకు టెండర్ లు పూర్తి అయ్యాయి 4520 డబల్ బెడ్ రూం ఇండ్ల తో 20 వేల మంది నిరుపేద ప్రజలకు ఉపయోగం ఉండబోతుందన్నారు 34 కోట్లతో డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలు పనులు జరుగుతున్నాయి జగిత్యాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తామన్నారు అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తానని ఆందోళన విమర్శలతో అభివృద్ధి సాధ్యం కాదనీ నన్ను విమర్శించే నాయకులు వారి నియోజకవర్గంలో జగిత్యాల లో ఒక్క వార్డులో వచ్చిన డబల్ ఇండ్లు వారి నియోజకవర్గాల్లో నిర్మించలేదన్నారు ముఖ్యమంత్రి తో కలిసి పని చేస్తా జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తానన్నారు రాష్ట్రంలోనే అత్యధిక పల్లె బస్తీ దవాఖానాలు జగిత్యాల కు మంజూరు అయ్యాయనీ మెడికల్ కాలేజీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ తో పేద మధ్య తరగతి ప్రజలకు చాలా ఉపయోగం ఉంటుందని సమగ్ర కుటుంబ సర్వేతో బడుగు బలహీనర్గాలకు తగిన న్యాయం జరుగుతుందన్నారు అమ్మ ఆదర్శ పాఠశాల పథకం లో భాగంగా పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు 5 గ్యారంటీ ల అమలతో ఆడబిడ్డల కళ్ళలో ఆనందం చూస్తున్నామన్నారు ప్రజా పాలన విజయోత్సవాలలో ప్రజలు భాగం కావాలన్నారు ప్రజల అభీష్టం మేరకే తెలంగాణ రాష్ట్రంలో పాలన సాగుతోందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో దాదాపు 3 కోట్ల వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయ్యాయని గత పథకాలు అమలు చేస్తూనే గ్యారంటీ లను అమలు చేస్తున్న ఘనత రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు